


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 06 ఫిబ్రవరి 2026 పేజీలు 05


## పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి



అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు.

(మిగితా.. 2లో)

## ఎన్నికల విధుల్లో అలసత్వం వహించవద్దు

**- కలెక్టర్,ఎన్నికల అధికారి రాజార్షి షా**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి05,సూర్య మేజర్ న్యూస్**

అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అలసత్వం వహించినా సహించబోమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజార్షి షా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ మున్సిపాలిటీకి జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో గురువారం జడ్పీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, జోనల్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ( మిగితా...2లో )




## గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించిన అధికారులు

**- బ్రహ్మేశ్వర ఆలయం వద్ద భక్తులకు వసతులపై చర్చ**

**లోకేశ్వరం సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 2027,న గోదావరి పుష్కరాలను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లా



కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం లోకేశ్వరం మండలం వాస్తాపూర్ గ్రామం గోదావరి నది సమీపానగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బ్రహ్మేశ్వర్ పుష్కర ఘాట్లు,ఆలయ పరిసరాలను మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భక్తులకు కల్పించాల్సిన వసతులు,రద్దీని నియంత్రించేందుకు చేపట్టాల్సిన రక్షణ చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భోజన్న, ఎస్సై అశోక్,ఎంపీడీవో రామకృష్ణ,ఏవో గిరి రాజ్,సర్పంచులు దయానంద్, నడిపి సాయన్న,దడిగె జయలలిత భోజన్న,సంజీవ్,డిటి రవీందర్,ఆర్ఐ.లలిత, సర్వేయర్ మల్లికార్జున్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** విధుల పట్ల సమయపాలన పాటించని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆబ్కారీ - మద్య నిషేధ, పౌరసరఫరాలు, వ్యవసాయ, భూగర్భ జల, మత్స్య, వైద్య ఆరోగ్య, విద్య, భూ కొలతల శాఖల కార్యాలయాలను తనిఖీలు నిర్వహించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికలను చూసి గైరాహాజర అయిన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని అధికారులు వివరించారు. హాజరైన అధికారులు రిజిస్టర్లు సంతకం చేయకపోవడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలంటే అధికారులు, సిబ్బంది విదుల పట్ల సమయపాలన పాటించాలని, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని తెలిపారు. మరోసారి సమయానికి విధులకు హాజరుకాని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భార్గవ్ కుమార్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల ఇబ్బందులు

**--పాడైన కుర్చీలతో అసహనం --నత్త నడకన సాగుతున్న మరుగుదొడ్ల మరమ్మత్తులు**

**ఖానాపూర్, ఫిబ్రవరి 05,సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ( మిగితా...2లో )

## భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు తో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రామాల భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్

**కాగజ్నగర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ గురువారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్,స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను




పరిశీలించారు.ఎస్‌హెచ్‌ఓ సర్తజ్ పాషాకు,స్టేషన్ సిబ్బందికి,ఎస్పీ పలు సూచనలు చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,గ్రామాల్లో చట్టవ్యతిరేక చర్యలు ,అసాంఘిక కార్యకలాపాలు,అక్రమ రవాణా,మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.మహిళలు,బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,శాంతి భద్రతల విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పెట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు.ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్




**మొదటి పేజీ తరువాయి...**

పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, మంచిర్యాల నగర పాలక సంస్థ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సిహెచ్. అనితాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.,

## ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల ఇబ్బందులు

## --పాడైన కుర్చీలతో అసహనం --నత్త నడకన సాగుతున్న మరుగుదొడ్ల మరమ్మత్తులు

**మొదటి పేజీ తరువాయి..**



మరమ్మత్తు పనులు చేపట్టి వారాలు గడుస్తున్నా పనులు పూర్తి అవకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ప్రయాణికులు కూర్చునే కుర్చీలు వంగిపోయి, కూర్చోవడానికి వీలు లేకుండా ఇక్కట్లు పడాల్సి వస్తోందని అంటున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేసి, పెరిగిన ప్రయాణికుల రద్దీకి అవసరమయ్యే నూతన కుర్చీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అభ్యర్థుల ఖర్చుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

## - మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్ రెడ్డి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన



సముదాయంలోని ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, వీడియో సర్వేయలెన్స్, సి. ఎం. సి. బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల జయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, 50 వేల రూపాయల పరిమితికి మించి నగదు తరలిస్తే సరైన అనుమతి పత్రాలు పరిశీలించాలని, అనుమతి పత్రాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేయాలని తెలిపారు. అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలపై నిఘా పెట్టాలని, దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ లు, ప్రచార ప్రకటనలను, ప్రసార సాధనాలలో వచ్చే చెల్లింపు వార్తల వివరాలను, సంబంధిత అభ్యర్థుల వివరాలను ప్రతిరోజు నివేదికలు అందించాలని తెలిపారు. ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయిని అభ్యర్థుల ఖాతాలలో నమోదు చేయాలని, ఎన్నికలలో ప్రలోభాలు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నిఘా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని, ఆబ్కారీ శాఖ అధికారులు ప్రతిరోజు నిల్వ వివరాలు, అమ్మకాల నివేదికలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైజనింగ్ అధికారి నదీమ్, ఎన్నికల బృందాల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని పెంచికల్ పేట్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గణపురం సంతోష్ అన్నారు. పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మండలం లోని జైహింద్ పూర్ గ్రామంలో ప్రజలకు గురువారం ఆర్య సంఘం ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలోను, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోను ఆర్య వైశ్యులు, ఆర్యవైశ్య సంఘం ముందుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రావుల కృష్ణ, కోశాధికారి చిలువేరు భాస్కర్,గ్రామ అధ్యక్షులు వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సముద్రాల రాజన్న, రాచకొండ రాజు ,రాచకొండ రమేష్, పెద్ద వెంకటేష్, గణపురం నాగేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఎన్నికల విధుల్లో అలసత్వం వహించవద్దు

## - కలెక్టర్,ఎన్నికల అధికారి రాజార్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతి అధికారి ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత



వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ నివేదికలు అందజేయాలని సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ ఎన్నికల నియమావళి, ఈవీఎంల నిర్వహణ, పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జి. రాజు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### మాలి సంఘం మండల అధ్యక్షుడు

## నీకోడే సందీప్‌కు ఘన సన్మానం

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్**

మండల మాలి సంఘం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన నీకోడే సందీప్‌ను సిర్పూర్ మండల మాలి సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన మాలి సంఘం ఎన్నికల్లో చింతలమానేపల్లి



మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, మొదటిసారి సిర్పూర్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా సిర్పూర్ మాలి సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజ సేవలో చురుకుగా ముందుకు సాగే యువ నాయకుడిగా నీకోడే సందీప్ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్లే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారం, సిర్పూర్ మండల మాలి సంఘం అధ్యక్షుడు నానాజీ, ప్రధాన కార్యదర్శి రవి, అలాగే సంఘం నాయకులు వేణు, పరమేశ్వర్, పాండు, రవీందర్, పెద్దలు బెలాజీ, తిరుపతి పాల్గొన్నారు. అదేవిధంగా మాలి యువజన సంఘం కన్నెపల్లి అధ్యక్షుడు మోర్లే పాండు, రంగ్ శ్రీనివాస్, ముక్తేశ్వర తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే ఆమోదించి, అమలు చేయాలి

### ఉట్నూర్ బార్ అసోసియేషన్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టి వెంటనే



అమలు చేయాలనీ ఉట్నూర్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్నను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో అత్యంత పాశవికంగా, అమానుషంగా హతమార్చడాన్ని నిరసిస్తూ ఉట్నూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కోర్టు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేసారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ మహిళా న్యాయవాది వామన రావు దంపతుల హత్యతో పాటు పలువురు న్యాయవాదులపై జరుగుతున్న దాడులు మరువక ముందే, ఈ సంఘటన జరగడం మహిళా న్యాయవాదులకు అభద్రత భావం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వప్న హత్యలో పాలుపంచుకున్న నిందితులందరినీ తక్షణమే గుర్తించి, కఠిన చర్యలు తీసుకొని ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాపురెడ్డి ఉపాధ్యక్షుడు జగన్ ప్రధాన కార్యదర్శి జైవంత్ రావు న్యాయవాదులు జమీర్ ఖాన్ ధీరజ్ గుప్తా పెందూర్ ప్రభాకర్ శ్రీనివాస్ గిరి వసంత్ రావు కుడెల్లి అశోక్ చంద్రమౌళి నాతరి రాజు విశాల్ వినోద్ లక్ష్మీ నారాయణ అజాహర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల గ్రామ పాలన అధికారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

**జన్నారం, ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం గ్రామ పాలన అధికారుల సంఘం కార్యవర్గాన్ని గురువారం సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గులుసు రాజన్న, ఉపాధ్యక్షులుగా దుంపల ప్రదీప్ కుమార్, కోశాధికారిగా నడిగోటు కవిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని ఇన్చార్జ్ ఎమ్మార్వో రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు భానుచందర్, గంగరాజా, జ్యోతి ఇతర సిబ్బంది అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు..

**బేల, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. మండలంలోని సదల్ పూర్ గ్రామంలో 120 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, దాదాపు 70 ఇందిరమ్మ ఇండ్ల వరకు పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సర్పంచ్ మంగేష్, మాజీ సర్పంచ్ ఆడే శంకర్, మేకల జితేందర్, వాగు, కోరంగే శ్యామ్ రావు తదితరులు ఉన్నారు.



## మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల.

**- బ్యాలెట్ పేపర్ల ముద్రణ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి**





**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బ్యాలెట్ పేపర్ల ముద్రణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఆదర్శనగర్‌లో గల విజయ్ ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లో, మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైనన్ని బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఎటువంటి లోపాలు తలెత్తకూడదని పేర్కొన్నారు. అనధికార వ్యక్తులను ఎవరిని ముద్రణ కేంద్రంలోకి అనుమతించకూడదని చెప్పారు. ముద్రణ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలని వివరించారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విధులు కేటాయించిన సిబ్బంది, ముద్రణ తీరును మొత్తం క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జెడ్పీ సీఈవో శంకర్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పంటల సాగుకు రైతులను అధికారులు ప్రోత్సహించాలి

**- వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**




**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.** ఆధునిక పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేలా అధికారులు చేయూతను ఇవ్వాలని అన్నారు. పంట మార్పిడి విధానం రైతులకు అలవాటు చేయాలని తెలిపారు. సహజ ఎరువుల వాడకం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. అవసరాన్ని బట్టి భూసార పరీక్షలు నిర్వహిస్తూ, మోతాదుకు మించిన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ప్రస్తుత కాలంలో సేంద్రీయ పంట ఉత్పత్తుల డిమాండ్, ప్రాముఖ్యత, లాభాలు, సాగు మెలుకువలు, అధికారులు రైతులకు వివరించి, ప్రోత్సహించాలని సూచించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద నిర్దేశించిన అన్ని లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రైతులందరికీ ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలు తప్పనిసరిగా అందించాలని వివరించారు. క్షేత్ర స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం మరింత పెంచాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, అలాగే ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాల విషయాలు రైతులకు తెలియజెప్పి, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచాలని అన్నారు. దీనితో పాటుగా రైతులకు అధిక లాభసాటిగా ఉండే ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, పూల పంటల విస్తారం పెంచే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎడిఎ లు విద్యాసాగర్, శ్రీనివాస రాజు, సుజాత, వీణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - ఎన్నికల వేళ మద్యం, నగదు పంపిణీకి తావులేదు**

**- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్.** మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా రౌడీ షీటర్లు, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట బైండోవర్ కేసులు నమోదు చేసి, ఆయుధాల అప్పగింత (వెపన్స్ డిపాజిట్)



ప్ర క్రి య ు న ు కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువుల పంపిణీ ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని స్పష్టం చేసారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల్ జిల్లలోని రామకృష్ణాపుర్ తవక్కల్ హై స్కూల్ విద్యార్థులకి షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, యువత చేడు వ్యసనాలకు



దూరంగా ఉండాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించి వచ్చిన షీ టీం నెంబర్ 6303923700 సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, పాఠశాల కరెస్పాడెంట్ రామకృష్ణ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చలి బోనాలు

**దస్తూరాబాద్,ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**

దస్తూరాబాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని దేవునిగూడెం,బుట్టాపూర్, భుత్కూర్, తదితర గ్రామాల్లో మహిళలు పోచమ్మ తల్లులకు భక్తి శ్రద్ధలతో చలి బోనాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం



మాఘ మాసంలో పోచమ్మ తల్లులకు చలి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. కాగా మహిళలు భక్తి శ్రద్ధలతో,నియమ నిష్ఠలతో ఉండి ఒక్క రోజు ముందు గానే రాత్రి బోనాలను తయారు చేస్తారు. మరుసటి రోజు ఉదయం వేకువ జామున బోనాలతో పోచమ్మ ఆలయాలకు చేరుకొని బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు ఉన్నారు.

**తిర్యాణి మండల కేంద్రంలో**

## శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో

## ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం

**తిర్యాణి ,ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం లో 9 వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు ముగిశాయి ఉదయం నుంచి సాయంత్రం వరకు గణపతి అర్చన, హోమం, అన్నదాత కార్యక్రమాలతో



ఆలయం సందడిగా మారింది స్వయంభుగా వెలసిన దేవుడు కావడంతో మండలంలోని భక్తులు మహిళలు ఎక్కువ సంఖ్యల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి భక్తులు మండలానికి చెందిన మహిళ కమిటీ ఆధ్వర్యంలో సేవలు నిర్వహించారు. ఆలయ పూజారి అజయ్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించాగ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు మార్క శంకర్ గౌడ్ అన్నం శ్రీకాంత్, మ్యన రాజు రంగు సాయి, సింగం ప్రదీప్, తాళ్ల నరేష్ గౌడ్,హరీష్ గౌడ్ నల్లూరి సాగర్ నాగపురి అనురాగ్ లక్ష్మీ గణపతి ఆలయ మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఓటింగే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ ,ఎన్నికల అధికారి రాజార్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**







ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, పట్టణంలో వంద శాతం ఓటింగ్ నమోదే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా చెప్పారు జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల అవగాహన ర్యాలీని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కలెక్టర్ చౌక్, ఎన్టీఆర్ చౌక్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు మీదుగా ఎస్టీయు భవన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాజాత బృందాలు ఆలపించిన చైతన్య గీతాలు, ఓటు ప్రాముఖ్యతను తెలిపే నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. కలెక్టర్ స్వయంగా ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు.అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఎస్టీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఓటరు అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ఆశలు, ప్రలోభాలకు లోనుకాకుండా, పారదర్శకంగా, నిర్భయంగా తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలన్నారు.అనంతరం స్వీప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, ఓటు హక్కు వినియోగంపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమీషనర్ రాజు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, మెప్మా పిడి సివిఎన్ రాజు, ఏవో వర్ణ, తహసీల్దార్లు శ్రీనివాస్, వేణుగోపాల్, గోవింద్, బూత్ స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉద్యోగులు, సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**

**మంచిర్యాల బ్యూరో,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో చదువుతున్న షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు.. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా



కార్యాలయాల భవన సముదాయంలో జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కలముల విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల నమోదు వేగవంతం చేసి 100 శాతం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసే విధంగా వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలను మీ సేవా కేంద్రాలలో నమోదు వేగవంతం చేసి 2 రోజులలో తహసిల్దార్ కార్యాలయాలలో జారీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల పేరిట బ్యాంకు ఖాతాలను తెరిపించాలని, విద్యార్థుల ఆధార్ కార్డులను బయోమెట్రిక్ అప్ డేట్ చేపించి బ్యాంకు ఖాతాలకు మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేపించాలని తెలిపారు. వివరాల నమోదు ప్రక్రియ 3 రోజులలో 100 శాతం పూర్తి చేసే విధంగా సంక్షేమ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, వార్షిక పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సకాలంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు ప్రశాంత్, ధర్మానంద్ గౌడ్, షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఈ నెల 6, 7 తేదీలలో సి.ఎం. కప్**

## నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

**- జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి**

**మంచిర్యాల,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**



సి.ఎం. కప్ - 2025 పోటీలలో భాగంగా ఈ నెల 6, 7 తేదీలలో జిల్లాలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో మినీ క్రీడా మైదానం, బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రధానమంత్రి శ్రీ టి.జి.ఆర్.జె.సి.- తాళ్లగురజాల లో ఈ నెల 6వ తేదీన, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఈ నెల 7వ తేదీన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా, చెస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, కరాటే ఆటలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు తమ నమోదు స్లిప్, నిజ ఆధార్ కార్డుతో సకాలంలో హాజరుకావాలని, ఆలస్యంగా వచ్చిన క్రీడాకారులకు అనుమతి ఉండదని తెలిపారు.

## అక్రమ విద్యుత్ ఉచ్చు కేసులో నలుగురికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్**

చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అక్రమ విద్యుత్ ఉచ్చు వల్ల జరిగిన విద్యుత్ షాక్ మరణ కేసులో నలుగురు నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించింది.ఆసిఫాబాద్ ప్రధాన జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.వి. రమేష్ కేసు విచారణ అనంతరం రవీంద్రనగర్ గ్రామానికి చెందిన శ్రీరాం మండల్,రూప్ కుమార్ మండల్, రామ్ మండల్, కీనా మండల్లను దోషులుగా నిర్ధారించారు. వారికి భా.శి.సం 304 పార్ట్-చదివి సెక్షన్ 34, అలాగే భారత విద్యుత్ చట్టం-2003 సెక్షన్ 135 కింద 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధించారు.సంఘటన2018 సెప్టెంబర్ 15 రాత్రి రవీంద్రనగర్ గ్రామానికి చెందిన సుకుమార్ రాయ్ అక్రమంగా అమర్చిన విద్యుత్ వైర్‌ను తాకి తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ సెప్టెంబర్ 16 అర్ధరాత్రి మృతి చెందారు. నిందితులు అడవి జంతువుల వేట కోసం 11 కేవీ విద్యుత్ లైన్ నుంచి అక్రమంగా విద్యుత్ తీసుకుని నేలపై వైర్లు వేసి విద్యుత్ ఉచ్చు ఏర్పాటు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై మృతుడి భార్య షీలా రాయ్ ఫిర్యాదు మేరకు సి ఆర్ నెం.114/2018 గా కేసు నమోదు చేసి, సెషన్స్ కేసు నెం.50/2023 గా విచారణ జరిపారు. కేసును అప్పటి ఎస్ఐ ఎన్. రాజ్ కుమార్, అప్పటి సీఐ డి. మోహన్ దర్యాప్తు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ప్రస్తుతం ఎస్‌డీపీఓ ఎం.డి. వాహీదుద్దీన్ (కాగజ్‌నగర్), సీఐ బి. సంతోష్ కుమార్ (కౌటాల), ఎస్ఐ ఐ. నరేష్ (చింతలమానేపల్లి), సీడీపీఓ బాలాజీ షిండే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్మోహన్ రావు, సీఎంఎస్/లైజాన్ అధికారి ఎన్. సందీప్ కుమార్ కేసు సంబంధిత విధుల్లో పాల్గొన్నారు.నిందితులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసి న్యాయాన్ని సాధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రత్యేకంగా అభినందించారు.

## 48 గంటల నిబంధన తూ.చా. తప్పకుండా పాటించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, మీడియా, ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని, స్వేచ్ఛాయుత, పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**

ఓమన్ దేశంలో మృతి చెందిన జిల్లాకు చెందిన బాధితుడి కుటుంబానికి భీమా చెక్కు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో బాధితుడి కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ నేతకానివాడకు చెందిన దుర్గం మల్లేష్ ఓమన్ దేశంలో మృతి చెందగా బాధితుడి భార్య దుర్గం గంగరాజు కు 23 లక్షల 19 వేల 647 రూపాయల బీమా చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ గా**

## ఆడే గజేందర్ నియామకం

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్.**



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్ల గా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ను నియమించారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి

**- మూడవ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి పత్తి ప్రకృతి వెంకటేష్ అభ్యర్థన**

**నస్పూర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసి, ఓటు వేయాలని, అధికార పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, పత్తి గట్టయ్య సేవలు కొనసాగిస్తామని గురువారం జరిగిన కృష్ణ కాలనీ ఇంటింటి ప్రచారంలో అన్నారు.కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి, కృషి చేస్తానని, అన్నారు.



# సీనియర్లకు వీడుకోలు పలికిన జూనియర్ విద్యార్థులు







**జన్నారం, ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల శ్రీ రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇంతకాలంపాటు కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించుకుంటూ కాలం గడపడం సంతోషంగా ఉన్నప్పటికీ కళాశాలను వదిలి పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉందని జూనియర్ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని పై చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం బాధగా ఉన్నా చదువు అనేది ముఖ్యమని, ఎక్కడ ఉన్న ఆయురారోగ్యాలతో ఉండాలని, కళాశాలలో ఇంతకాలం పాటు నిర్వహించిన ఆటపాటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మోటివేషనల్ స్పీకర్ దాసరి రంజిత్ పాల్గొని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదివే పిల్లలు చెడు దారుల్లో వెళ్లకుండా ఉండేందుకు ఏం చేయాలో మరియు ఇంటర్మీడియట్ తర్వాత ఏం చేయాలో పిల్లలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, జయరాణి హై స్కూల్ ప్రిన్సిపల్ మధుసూదన్, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు మాట్లాడే హక్కు లేని, కోడులను బహిష్కరించాలి

**నస్పూర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**
కార్మికులకు మాట్లాడే హక్కు లేకుండా, కార్పోరేటర్లకు అనుకూలంగా కేంద్ర




ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని కార్మిక జేఏసీ అన్నారు.నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన సింగరేణి కార్మిక జేఏసీ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. కార్మిక వర్గానికి ఎలాంటి స్వేచ్ఛ లేకుండా, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా 29 చట్టాలను, నాలుగు కోడ్స్ గా చేశారని అన్నారు. కార్మికులు మాట్లాడే విధంగా లేకుండా,మేనేజ్మెంట్ ఏం చెప్తే అది, న్యాయస్థానం అమలుపరిచే విధంగా,పేమెంట్ ఆఫ్ యాక్ట్ కూడా లేకుండా పోయే విధంగా ఉందని అన్నారు. ఈ సమ్మెలో బిఎంఎస్, హెచ్ఎంఎస్ కాకుండా, అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, విధులను బహిష్కరించి రాస్తారోకలు, ధర్నాలు కూడా చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి బాజీ సైదా, డిప్యూటీ కార్యదర్శి వీరభద్రయ్య, ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు, ఏనుగు రవీందర్ రెడ్డి, సీఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, టీబీజీకేఎస్ సురేందర్ రెడ్డి, పలువురు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహణ

**కాగజ్నగర్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ ఎన్నికలు మున్సిపాలిటీస్ ,మున్సిపల్ కార్పొరేషన్ 2026లో భాగంగా ఎన్నికల నిర్వహణ పై గురువారం మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు ,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు కొమరం భీం ఆసిఫాబాద్




జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయ సముదాయ సమావేశ హాలులో కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ మహమ్మద్ ఆసిఫ్ , ఉషన్నచే సమావేశం నిర్వహించడం జరిగినది.



## పాఠశాల వంట గదుల నిర్మాణాలు పరిశీలన

**పెంచికల్ పేట్, సూర్య మేజర్ న్యూస్:** పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ఎల్కపల్లి , సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న వంటగది నిర్మాణ పనులను ఎంపీడీఓ ఆల్బర్ట్ ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచేందర్ తో కలసి పరిశీలించారు. నాణ్యతతోపాటు త్వరితగతిలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు.కార్యక్రమంలో ఈసి జైహింద్ కుమార్,టీఏ లావణ్య మరియు ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు ఘనపురం నాగేష్ పాల్గొన్నారు.

## దినకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబాన్ని పరామర్శించిన అరెకుల సంఘం అధ్యక్షులు

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**
పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన కోడూరి సత్యనారాయణ గత వారం రోజుల క్రితం స్వర్గస్తులు అయ్యారు.గురువారం దినకర్మ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ తాలూకా అరెకుల సంఘం అధ్యక్షులు చప్పిడె సత్యనారాయణ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎల్లూరు మాజీ సర్పంచ్ కుకిడె రాజేశ్వర్, నాయకులు డోకె నారాయణ, పగిడె అనంతరావు, చిందం సత్యన్నా, తుమ్మిడె శంకర్, పొట్టె రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా, హెలిప్యాడ్ ను, సభాస్థలిని పరిశీలించిన ఎస్పీ.

**కాగజ్నగర్,ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని పాత హనుమాన్ మందిర్ వద్ద మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రచార నిమిత్తం జరగబోయే



ప్రజా సభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈనెల ఏడవ తారీఖు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు రానున్న సందర్భంగా కాగజ్ నగర్ లోని హెలిప్యాడ్, సభ స్థలం తదితర ప్రాంతాలను జిల్లా ఎస్పీ నితికాపంత్ గురువారం పర్యవేక్షించారు. పోలీస్ అధికారులకు మరియు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట కాగజ్నగర్ డిఎస్పి వాహిదుద్దీన్, కాగజ్ నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, కాగజ్నగర్ రూరల్ సీఐ, సిబ్బంది , తదితరులు ఉన్నారు.

## శివ మాల ధారణ స్వీకరణ

**దస్తురాబాద్, ఫిబ్రవరి 5,సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన పలువురు భక్తులు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రాకేష్ పంతులు ఆధ్వర్యంలో శివ మాల ధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. కాగా అంతకుముందు సమీప గోదావరిలో స్నానాలను ఆచరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు ఉన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో గల పోలింగ్ స్టేషన్ లు సందర్శించిన రామగుండం సీపీ..అంబర్ కిషోర్ ఝా

**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 05, సూర్య మేజర్ న్యూస్**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఈనెల 11 న తేదీన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం రామకృష్ణాపూర్‌లోని పలు పోలింగ్ స్టేషన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు వేసేలా ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ లలో పటిష్ఠమైన పోలీస్ బందోబస్త్ ను ఏర్పాటు చెయ్యాలని బెల్లంపల్లి ఏసీపీ..రవి కుమార్ కు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ.రవి కుమార్,మందమర్రి సీఐ..రమేష్,రామకృష్ణాపూర్ ఎస్సై..శ్రీధర్ పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సీడీపీవో శ్రీ లత

**కడెం,సూర్య మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయపాలన పాటించాలని సిడిపిఓ శ్రీలత సూచించారు.శుక్రవారం కడెం మండల



కేంద్రంతో పాటు పెద్దూర్ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.చిన్నారుల భోజన విషయంలో మెనూ పాటించాలని,చిన్నారులకు ఆటలు పాటలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

## దివ్యాంగులతో నూతన సంఘాలు ఏర్పాటు.. ఏపీఎం అశోక్

**పెంచిల్‌పేట్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోనీ దివ్యాంగులకు సదరము సర్టిఫికెట్ ఉన్న మహిళలు, పురుషులకు దివ్యాంగుల సంఘాల్లో తప్పనిసరిగా చేరాలని మండల ఏపీఎం



అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు . కనీసం 5 మందితో కొత్త సంఘం ఏర్పాటు చేసి, 6 నెలల పాటు సక్రమంగా పొదుపు చేసిన అన్ని సంఘాల పొదుపు ఖాతాల్లో ప్రభుత్వం రొటేటింగ్ ఫండ్‌గా 15,000 రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన.. హౌసింగ్ ఏఈ

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 5, సూర్య మేజర్ న్యూస్:**
పెంచికలపేట మండలంలోని కొండపల్లి గ్రామపంచాయతీలోనీ కొండపల్లి మరియు జైహింద్ పూర్ గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ అక్షిత గురువారం పరిశీలించారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించినవారు ఇళ్ల కట్టడాన్ని త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు




సూచించారు.ఈ ఇళ్ల ద్వారా పేదలకు ఆసరా అవుతుందని, నిర్మాణ పనులు రాయితీలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు అన్నం గణపతి, రౌతు భుజంగారావు,లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.